క్లుప్తంగా

క్యాలెండర్లు ఆవిష్కరణ



క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మం మామిళ్లగూడెం: జిల్లా పద్మశాలి సంఘం 2024 నూతన సంవత్సర క్యాలెండర్లను ఆదివారం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం హైదరాబాద్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమర్తపు మురళి, శ్రీనివాస బాబు, జనార్దన్, బందారు శ్రీనివాస్, సత్యనారాయణ, కొండలరావు, సంపత్‌కుమార్, వీరభద్రం, నాగేశ్వరావు, గురులింగం, రామకృష్ణ, కనకదుర్గం, వెంకటరామయ్య, అశోక్, వెంకటేశ్వర్లు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మహాసభల పోస్టర్లు..

ఖమ్మం సహకారనగర్: టీపీటీఎఫ్ రాష్ట్ర మహాసభలు వచ్చే నెల 11, 12వ తేదీల్లో ఖమ్మంలో జరగనున్న నేపథ్యాన అందుకు సంబంధించిన వాల్‌పోస్టర్లను జిల్లా విద్యాశాఖాధికారి ఈ.సోమశేఖర శర్మ శనివారం రాత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏవీ నాగేశ్వరరావు, ఎస్.విజయ్‌లు మాట్లాడుతూ.. మహాసభల్లో విద్యారంగం అభివృద్ధికి కృషి చేసేలా, విద్యారంగంలో మార్పులకు సంబంధించిన సలహాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరస్వామి, మంగీలాల్, పీవీఆర్‌కే ప్రసాదరావు, కె.వెంకటేశ్వరరావు, వెంగళరావు, మల్లయ్య, శ్యామ్‌సుందర్ తదితరులు పాల్గొన్నారు.

మెటీరియల్లు..



మెటీరియల్‌ను ఆవిష్కరిస్తున్న డీఈఓ

ఖమ్మం సహకారగనర్: పదో తరగతిలో వెనుకబడిన విద్యార్థుల కోసం కనీసం సీ గ్రేడ్ సాధించేందుకు జెడ్పీఎస్ఎస్ కిష్టారం భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడు సయ్యద్ సమద్ మెటీరియల్‌ను రూపొందించగా.. జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర్ శర్మ ఆదివారం ఆవిష్కరించారు. అనంతరం డీఈఓ మాట్లాడుతూ.. విద్యార్థులకు ఈ మెటీరియల్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ మెటీరియల్‌ను ప్రభుత్వ పాఠశాలలో వెనుకబడిన విద్యార్థులకు అందే ప్రయత్నం సాధ్యమైనంత త్వరగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి దుస్సా జగదీశ్వర్, సీనియర్ సైన్స్ ఉపాధ్యాయులు ఊట్కూరు శ్రీనివాస్, టి.ప్రసాద్ పాల్గొన్నారు.

శివాలయానికి వంట సామగ్రి వితరణ

కూసుమంచి: కూసుమంచి శివాలయంలో భోజనం తయారీకి అవసరమైన వంట సామగ్రిని పాలకవర్గ సభ్యులు సమకూర్చగా ఆదివారం అట్టి సామగ్రిని ఈఓ శ్రీకాంత్‌కు అందజేశారు. సుమారు వెయ్యి మందికి వంట వండేందుకు సరిపడే సామగ్రిని ఆలయ చైర్మన్ కొక్కిరేణి వీరస్వామి, డైరెక్టర్లు సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, నాగయ్య, రామకృష్ణ, సునీత, ముత్తయ్య అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చెన్నా మోహన్, ఎంపీటీసీ మాదాసు ఉపేందర్, ఆలయ అర్చకుడు శేషగిరి శర్మ పాల్గొన్నారు.



వంట సామగ్రి అందిస్తున్న పాలకమండలి సభ్యులు

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	26	బచ్చలికూర	3
వంకాయ	20		20
బెండకాయ	40	పాలకూర	3
పచ్చిమిర్చి	46		20
కాకర	56	చుక్కకూర	3
బీర	56		20
దొండ	18	తోటకూర	2
పొట్లకాయ	40		10
చిక్కుడు	100	గోంగూర	2
గోరుచిక్కుడు	60		10
క్యాబేజీ	24	మెంతికూర	3
క్యాలీఫ్లవర్	30		20
ఆలుగడ్డ	30	కొత్తిమీర	1
చామగడ్డ	50		30
క్యారెట్	30	పుదీన	1
క్యాప్సికం	56		20

-ఖమ్మం వ్యవసాయం

ఓటు నమోదుకు మరో అవకాశం



నేలకొండపల్లి: బీఎల్ఓ నుంచి వివరాలు సేకరిస్తున్న తహసీల్దార్ అరుణాబాయి



తిరుమలాయపాలెం: ఓటరు నమోదును పరిశీలిస్తున్న అధికారులు



కామేపల్లి: బీఎల్ఓలతో మాట్లాడుతున్న తహసీల్దార్ సుధాకర్

నేలకొండపల్లి/తిరుమలాయపాలెం/కామేపల్లి: మండలాల్లోని వివిధ గ్రామాల్లో నూతన ఓటర్ల నమోదు, ఇతరాత్ర మార్పులు చేసుకునేందుకు ఎన్నికల సంఘం గత రెండు నుంచి మరో అవకాశం కల్పించింది. ఈనేపథ్యాన ఆదివారం నేలకొండపల్లి మండలంలోని పలు పోలింగ్‌కేంద్రాలను తహసీల్దార్ అరుణబాయి పరిశీలించి బీఎల్‌ఓలకు పలు సూచనలు, సలహాలు అందించగా.. మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఆలస్యం మధుసూదన్‌రావు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా తిరుమలాయపాలెం మండలంలోని పోలింగ్ బూత్‌లను తహసీల్దార్ రామ్‌ప్రసాద్, లక్ష్మణ్ తదితరులు పర్యవేక్షించారు. అలాగే కామేపల్లి మండలంలోని పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ సుధాకర్ పర్యవేక్షించగా.. డిప్యూటీ తహసీల్దార్ శంకర్ , బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

‘కాళేశ్వరం’పై సీబీఐ విచారణకు సహకరిస్తాం..



మాట్లాడుతున్న పొంగులేటి సుధాకర్‌రెడ్డి

ఖమ్మం మామిళ్లగూడెం: పవర్ సెక్టార్ స్కామ్, కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐతో విచారణకు బీజేపీ సహకరిస్తుందని మాజీ ఎమ్మెల్సీ, తమిళనాడు రాష్ట్ర సహాఇన్‌చార్జ్ పొంగులేటి సుధాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులు తీసుకున్న రుణాలు కట్టాలని మంత్రి తుమ్మల అనడం సరైందికాదని, రుణమాఫీ వెంటనే చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ మాట్లాడుతూ.. ఖమ్మం పార్లమెంట్ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దొంగల సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షురాలు మందా సరస్వతి, వాసుదేవరావు, విజయరెడ్డి, వెంకటనారాయణ యాదవ్, నెల్లూరి కోటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

ఆలయాన్ని శుభ్రం చేసిన నేతలు

ఖమ్మం మామిళ్లగూడెం: ఖమ్మం ఎన్నెస్పీలోని రామమందిరంలో ఆదివారం మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్‌రెడ్డితో పాటు బీజేపీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ ఆధ్వర్యాన దేవాలయాన్ని శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొంగల సత్యనారాయణ, మందసరస్వతి, విజయరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ప్రత్యేక టెట్ నిర్వహించాలి



సమావేశంలో మాట్లాడుతున్న సైదులు

ఖమ్మం సహకారనగర్: ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించేందుకు టెట్ అనివార్యమైనందున రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు ప్రత్యేక టెట్ నిర్వహించి పదోన్నతులు కల్పించాలని ఎస్‌టీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరకొండ సైదులు ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం నగరంలోని సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మెనిఫెస్టోలో ప్రకటించిన విధంగా సీపీఎస్ విధానాన్ని రద్దు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. 317జీఓను సమీక్షించి బాధిత ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలన్నారు. విద్యార్థుల స్థాయికి మించి ఎఫ్ఎల్ఎన్, ఉన్నతి కార్యక్రమాలను సమీక్షించి ఉపాధ్యాయులపై పని ఒత్తిడిని, విద్యాబోధనకు ఆటంకంగా ఉన్న నివేదికలు తగ్గించాలన్నారు. సమావేశంలో సంఘం నాయకులు మన్సూర్, మహబూబ్, వెంకన్న, డి.శ్రీనివాస్, కరీముల్లా, నాగేశ్వరరావు, టి.సుధాకర్‌రెడ్డి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం..

రఘునాథపాలెం: అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని నమ్మిన ప్రజలు పెద్ద ఎత్తున కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు ఖమ్మం 3వ డివిజన్ కార్పొరేటర్, కాంగ్రెస్ నాయకుడు మల్లీడు జగన్ పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని చిమ్మపూడి గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన పలు కుటుంబాలు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు జోనెబోయిన పాపులు ఆధ్వర్యాన కాంగ్రెస్‌లో చేరిన సందర్భంగా ఆయన మాట్లాడారు. పార్టీ కార్యకర్తలకు సముచిత స్థానం ఉంటుందని పేర్కొంటూ పార్టీలో చేరిన అల్లం వీరయ్య, ఎస్‌కె. మధార్, నీలం నాగేశ్వరరావు, నిషాకర్ రెడ్డి, నీలం వీరబాబు, తూము నాగరాజు, కాంపాటి శ్రీనుతో సహా ఇరవై కుటుంబాలు పార్టీలో చేరగా.. కండువాలు కప్పి స్వాగతించారు. మండల కాంగ్రెస్ నాయకులు మారం కరుణాకర్ రెడ్డి, పుల్లయ్య, వెంకటరెడ్డి, నర్సిరెడ్డి, నీలం రమేష్, ఎస్‌కె.బిక్కు, తోట మల్లిఖార్జున్ పాల్గొన్నారు.

శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో సుదర్శన యాగం..

ఖమ్మంఅర్బన్: నగరంలోని 4వ డివిజన్ శ్రీ అభయ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో ఆదివారం సుదర్శన హోమాన్ని ఆలయ అర్చక బృందం ఆధ్వర్యాన ఘనంగా నిర్వహించారు. అనంతరం పల్లకి సేవలో గోవిందస్వామిని ఊరేగించాక ఆలయంలో భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

చిమ్మపుడి ఆలయంలో సహస్ర దీపాలంకరణ

రఘునాథపాలెం: మండలంలోని చిమ్మపుడి శ్రీలక్ష్మీ నర్సింహ దేవాలయంలో అయోధ్యలో బాలరాముని ప్రతిష్ఠ సందర్భంగా ఆదివారం రాత్రి హోమం నిర్వహించి సహస్ర దీపాలంకరణ పూజలు నిర్వహించారు. దేవాలయ అర్చకులు మురళీకృష్ణమాచార్యులు ఆధ్వర్యాన నిర్వహించన ఈ వేడుకల్లో భక్తులు పాల్గొన్నారు.

అద్భుతంగా యోగా, విన్యాసాలు

నేలకొండపల్లి: మండల కేంద్రంలోని సిద్ధార్థ యోగ విద్యాలయంలో ఆదివారం అంగరంగ వైభవంగా భారత జాతీయ ఆరోగ్య సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారులు ఆట, పాటల ప్రదర్శనలు ఆలోచింపచేసేలా కన్పించాయి. యోగా విన్యాసాలు, రైతుకు చెందిన పలు కళా ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. చిట్యాలకు చెందిన విద్యార్థులు మల్లఖంబ (మల్ల యోధులు శిక్షణకు ఉపయోగించే స్తంభం) విన్యాసాలు చూపరులను ఆకట్టుకోగా చిన్నారుల నృత్యాలకు విశేష స్పందన లభించింది. వివిధ రకాల దేశీవాళీ విత్తనాలు, కూరగాయల స్టాళ్ల వద్ద సందడి నెలకొనగా.. వచ్చిన ప్రకృతి ప్రేమికులకు వివిధ రకాల వంటకాలను అందించారు.



గాంధీ మార్గంలో విద్యార్థులు



మల్లఖంబపై విద్యార్థుల విన్యాసాలు



విద్యార్థుల యోగా విన్యాసాలు



తాడుపై విన్యాసాలు చేస్తున్న విద్యార్థిని

ఆలయంలో మంత్రి పొంగులేటి పూజలు



పూజలు చేస్తున్న మంత్రి పొంగులేటి

ఖమ్మంవన్‌టౌన్: నగరంలోని స్తంభాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం ఉదయం సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు మంత్రిని సాదరంగా ఆలయ మర్యాదలతో ఆహ్వానించారు. అనంతరం ప్రత్యేక పూజల్లో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ నిర్వాహకులు మంత్రిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముదిరెడ్డి నిరంజన్‌రెడ్డి, చావా శివరామకృష్ణ తదితరులున్నారు.

ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ల మండల కమిటీ ఎన్నిక

కామేపల్లి: ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ల మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ మజీద్, జిల్లా ప్రధాన కార్యదర్శి సీహెచ్.హనుమంతరావు ఆధ్వర్యాన జరిగిన ఈ సమావేశంలో మండల అధ్యక్షుడిగా ఎస్‌కె.షాకీర్, ప్రధాన కార్యదర్శిగా ఆళ్ల సురేశ్, గౌరవ అధ్యక్షుడిగా మేదర నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడిగా బి.రాజేశ్, కోశాధికారిగా ఎ.సాయిరాం, ఉప కార్యదర్శిగా కె.నరేందర్, సహాయ కార్యదర్శిగా ఎన్.సందీప్, ఈసీ సభ్యులుగా మేకల నాగేశ్వరరావు, గొట్టం మురళి, నరేశ్, భూక్యా కాశీరాంలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అలరించిన గాన మాధురి



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ప్రతినిధులు

ఖమ్మంగాంధీచౌక్: నగరంలోని జూబ్లీక్లబ్‌లో ఆదివారం రాత్రి ఫ్రెండ్స్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యాన నిర్వహించిన గాన మాధురి సినీ సంగీత విభావరి కార్యక్రమం కళాభిమానులను అలరించింది. ఈనేపథ్యాన టీఎస్ ఎన్పీడీసీఎల్ ఎస్ఈ జి.శ్రీధర్ సతీమణి లక్ష్మి అమ్మవారిని స్మరిస్తూ.. సర్వసతీదేవి చిత్రపటానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. భిన్నమైన పాటలను గాయనీ, గాయకులు పాడి ఉర్రూతలూగించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్‌కె.అంజద్‌బాషా, ఇంద్రనోమిక సంగీత అధినేత ఎస్వీ రమణ, గాయనీ, గాయకులు కె.జనార్దన్, సున్నపు కృష్ణ, శబరి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆట, పాటలతో మానసికోల్లాసం..



డీపీసీ రావు దంపతులను సత్కరిస్తున్న మహిళా సభ్యుల బృందం

ఖమ్మంగాంధీచౌక్: పోటీ ప్రపంచంలో నిత్యం పని ఒత్తిడితో సతమతమవుతున్న నేపథ్యాన లయన్స్ క్లబ్ ఆఫ్ ఖమ్మం ఆధ్వర్యంలో క్లబ్ సభ్యులు, కుటుంబీకులకు ఆదివారం నగరంలోని ఓం శ్రీకృష్ణ గోశాల వద్ద ఉన్న శారదా శృంగేరి పీఠం వారి దేవస్థానంలో ఆటపాటల కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం గెలుపొందిన వారికి /షీల్డ్‌లు, బహుమతులు అందజేశాక క్లబ్ క్లబ్ జోన్ చైర్మన్ డాక్టర్ డీపీసీ రావు దంపతులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ పూర్వ గవర్నర్లు డాక్టర్ ఆచవరపు రాఘవరెడ్డి, మోతుకూరి మురళీధర్‌రావు, పూర్వపు జోన్ చైర్మన్లు పాయల నాగేశ్వరరావు, కల్వకుంట్ల గోపాల్‌రావు, మేళ్లచెరువు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రామ భక్తుల భారీ ర్యాలీ



ర్యాలీని ప్రారంభిస్తున్న రామభక్తులు

ఖమ్మంగాంధీచౌక్: అయోధ్యలో నిర్వహించే బాల రామ విగ్రహ ప్రతిష్ఠను పురస్కరించుకొని ఆదివారం నగరంలో రామభక్తులు భారీ ర్యాలీని నిర్వహించారు. రామ భక్త బృందాలు, విశ్వ హిందూ పరిషత్, హిందూ ప్రచార పరిషత్ తదితర సంస్థలు, సేవా సంస్థల ఆధ్వర్యాన ఎన్నెస్పీ రామాలయం నుంచి ప్రారంభమై కొత్త బస్టాండ్, గాంధీ చౌక్, కమాన్‌బజార్, కాల్వొడ్డు తదితర ప్రాంతాల నుంచి ర్యాలీ తీసి తిరిగి ఎన్నెస్పీ రామాలయంకు చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సంస్థల ప్రతినిధులు బోనాల రామకృష్ణ, వెంకటేశ్వర్లు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సాయిమందిరంలో ప్రాణప్రతిష్ఠ వేడుకలు

ఖమ్మంఅర్బన్: శ్రీరామ జన్మభూమి అయోధ్య రామ మందిరంలో సోమవారం శ్రీబాలరాముడు ప్రాణప్రతిష్ఠ సందర్భంగా భక్తులు వీక్షించేందుకు నగరంలోని 14వ డివిజన్ మధురానగర్‌లోని సాయిమందిరంలో ఎల్‌ఈడీ ద్వారా ప్రత్యక్ష ప్రచారం ఏర్పాటు చేసినట్లు ఆలయ అర్చకులు, ఆలయకమిటీ, కార్పొరేటర్ వలరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రత్యక్ష ప్రచారం ప్రదర్శించగా.. స్వామి వారి తీర్థప్రసాదాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. సాయంత్రం 6.30 గంటలకు జైశ్రీరామ్ అని ఆలయంలో దీపార్చన కార్యక్రమం ఉంటుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

చర్యలు తీసుకోవాలి..

కామేపల్లి: కొత్తలింగాల శ్రీ కోటమైసమ్మతల్లి దేవాలయం పునర్నిర్మాణం విషయంలో అక్రమాలకు పాల్పడిన వారిపై పూర్తి విచారణ నిర్వహించి చర్యలు తీసుకోవాలని కోరుతూ సింగరేణి మండలం, గ్రామవాసి వాసిరెడ్డి సంపత్‌కుమార్ ప్రజావాణిలో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే అండదండలతో అప్పటి ఆలయ మేనేజర్ భీమవరపు సూర్యప్రకాశ్‌రావు, చైర్మన్ మల్లెంపాటి శ్రీనివాసరావు, మల్లెంపాటి కవిత పేరున సింగిల్ డోనర్ స్కీం పర్మిషన్ పేరుతో గుడి పునర్నిర్మాణ నిమిత్తం వసూలు చేసిన ధనం, వస్తువులు, ఇసుక, కంకర, సిమెంట్ మొదలైన వాటిపై సమగ్ర విచారణ జరిపించాలని ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపాడు.

ఉచిత వైద్య శిబిరం



వైద్య శిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

రఘునాథపాలెం: మండలంలోని వీఆర్ బంజర్‌లో ఆదివారం జీపీఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గుర్రం సత్యనారాయణ, బృంద ఆస్పత్రి యాజమాన్యం సంయుక్త ఆధ్వర్యాన ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు పవన్, సాత్విక్, కృష్ణ సాగర్‌లు సుమారు 150 మంది బాధితులను పరీక్షించి ఉచితంగా మందులు అందించారు. ఈ కార్యక్రమంలో జీపీఆర్ ట్రస్ట్ సభ్యులు సురేశ్, విక్రమ్, అచిత్, ఉపేందర్, అశోక్, నర్సు, నవ్య, రాజేశ్, గ్రామ సర్పంచ్, గ్రామస్తులు చిన్నా, చౌహాన్, నవీన్, అనిల్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

దాడులు ఆపాలి..

ఖమ్మం మామిళ్లగూడెం: దేశవ్యాప్తంగా క్రైస్తవులు, ముస్లింలపై దాడులు ఆపాలని తెలంగాణ క్రైస్తవ, ముస్లిం జేఏసీ డిమాండ్ చేసింది. ఆదివారం ఖమ్మం అంబేడ్కర్ భవన్‌లో జరిగిన సమావేశంలో చైర్మన్ మద్దిశెట్టి అజయ్‌కుమార్, జాన్‌పాషా, ఎంహెచ్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎండీ అసద్, ఖిజార్, సామాజిక ఉద్యమకారుడు అబ్దుల్‌రెహమాన్ మాట్లాడుతూ.. కొన్ని పార్టీలు మతం పేరుతో ప్రజల్లో చిచ్చుపెట్టి ఓట్లు అడగడం సరైందికాదన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో తమ జేఏసీ ఐక్యంగా ముందుకుపోతుందని, త్వరలో లక్ష మందితో ఖమ్మంలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో షేక్ ఖాజాహుస్సైన్, హఫీజ్ జాహిద్, మతిన్, కనకరాజు, అజీజ్, ఉమర్‌ఫయాజ్, షర్ఫుద్దిన్, ప్రసాద్, అఫ్జల్, బాబు, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రాములమ్మకు నివాళి

ఖమ్మంఅర్బన్: సీపీఐ సానుభూతిపరురాలు, ఖమ్మం కార్పొరేషన్ 14వ డివిజన్ కొత్తగూడెం సీపీఐ శాఖ కార్యదర్శి ప్రతానపు రామనాథం మాతృమూర్తి ప్రతానపు రాములమ్మ (90) అనారోగ్యంతో ఆదివారం మృతిచెందారు. రాములమ్మకు ఐదుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఆమె మృతిపట్ల సీపీఐ జాతీయ సమితి సభ్యుడు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ సహా పలువురు నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పగడాల మల్లేశ్‌తో పాటు మందడపు బ్రహ్మారెడ్డి, యర్రబోయిన గోవిందరావు, రావుల హన్మంతరావు, జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు, చింతకాయల వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

సీపీఎం నాయకుడి మృతి

తిరుమలాయపాలెం: మండలంలోని పిండిప్రోలు గ్రామానికి చెందిన సీపీఎం నాయకుడు రామనబోయిన రామస్వామి (60) ఆదివారం గుండెపోటుతో మృతి చెందాడు. ఆదివారం మరిపెడ బంగ్లాలోని సంతకు కూరగాయలు తరలిస్తున్న సమయాన గుండెపోటు రావడంతో మృతి చెందాడు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. రామస్వామి మరణవార్త తెలుసుకున్న సీపీఎం, ప్రజాపంథా నాయకులు కొమ్ము శ్రీను, దొండేటి ఆనందరావు, కమ్మకోమటి నాగేశ్వరరావు, రామనబోయిన వెంకటేశ్వర్లు, పద్మనాభుల సుధాకర్, చామకూరి రాజు తదితరులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

డీసీఎంఎస్ చైర్మన్‌పై విచారణ చేపట్టాలి

ఖమ్మం మామిళ్లగూడెం: డీసీఎంఎస్ చైర్మన్‌పై విచారణ చేపట్టి అక్రమాలపై కేసు నమోదు చేయాలని గంగదేవిపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం డైరెక్టర్లు పాసంగులపాటి లక్ష్మీనారాయణ, పి.రమేశ్‌బాబు, షేక్.బ్రహ్మం, లక్ష్మీదేవీలు డిమాండ్ చేశారు. ఆదివారం ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సమావేశంలో సొసైటీ డైరెక్టర్లు కన్నెపోగు రుక్మిణి, వెంకట్, రాములు, సీహెచ్.వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందిస్తున్న స్నేహితులు

తిరుమలాయపాలెం: రోడ్డు ప్రమాదంలో చిన్ననాటి స్నేహితుడు ప్రాణాలు కోల్పోయి ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో ఉండగా..తోటి స్నేహితులు స్పందించారు. మండలంలోని దమ్మాయిగూడెం గ్రామానికి చెందిన వీరదాసు శ్రీను ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. దీంతో విషయం తెలుసుకున్న స్నేహితులు రూ.23,500ల ఆర్థిక సాయం అందించి తమ ఔదార్యాన్ని చాటుకోగా పలువురు వారిని అభినందించారు.

లెనిన్ చూపిన బాటలో నడవాలి..

లెనిన్ చూపిన మార్గం ప్రపంచ మానవాళికి సదా అనుసరణీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. ప్రపంచ మానవాళి ఎదుర్కొంటున్న ప్రస్తుత సమస్యలన్నింటికీ పరిష్కార మార్గం చూపగలిగేది కమ్యూనిజం ఒక్కటేనని తెలిపారు. ఆదివారం లెనిన్ శత వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రపంచ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నూతన మార్గాన్వేషణ చేశారని, పరిష్కార మార్గాన్ని చూపిన లెనిన్ ప్రపంచ చరిత్రలో మరిచిపోలేని మహోన్నత వ్యక్తి అని, లెనిన్ మరణించి వందేళ్లు గడచినా ఆయన పేరు నేటికీ ఒక చోదక శక్తిగా పని చేస్తోందని వెల్లడించారు. – సాక్షి నెట్‌వర్క్



ఖమ్మంమయూరిసెంటర్: సీపీఐ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న నాయకులు



ఖమ్మంమయూరిసెంటర్: నివాళులర్పిస్తున్న సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ నాయకులు



కామేపల్లి: లెనిన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు



సుందరయ్య భవనంలో మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు మిరియం వెంకటేశ్వర్లు